శ్రీనాథ కవిసార్వ భౌముడు (15వ శతాబ్దం)

1. శ్రీనాథుని కాలం ?

జ. క్రీ.శ. 1360– 1450

2. శ్రీనాథుని తల్లిదండ్రులు?

జ. తల్లి – భీమాంబ, తండ్రి – మారీయ

3. 'కమలనాభామాత్యుడు'?

జ. శ్రీనాథుని తాత

4. శ్రీనాథుని బిరుదు ?

జ. కవి సార్వభౌముడు

5. 'ఈశ్వరార్చన కళాశీలుడు'?

జ. శ్రీనాథుడు

6. శ్రీనాథుడు ఎవరి ఆస్థానంలో విద్యాధికారిగా ఉండేవాడు?

జ. పెదకోమటి వేమారెడ్డి

7. శ్రీనాథుడు ఏ రాజు ఆస్థానంలో డిండిమభట్టు కంచుఢక్క పగలగొట్టాడు?

జ. ప్రౌఢదేవరాయలు

8. ప్రౌఢదేవరాయల ఆస్థానం నుంచి కనకాభిషేకం ఎవరికి లభించింది?

జ. శ్రీనాథుడు

9. 'బ్రహ్మోదత్త వరప్రసాదుడు'?

జ. శ్రీనాథుడు

10. శ్రీనాథుని తొలి కృతి ?

జ. మరుత్తరాట్చరిత్ర (అలభ్యం)

11. 'చిన్నారిపొన్నారి చిరుత కూకటినాడు' శ్రీనాథుడు రచించిన కావ్యం?

జ. మరుత్తరాట్చరిత్ర

12. 'మరుత్తరాట్చరిత్రను'ను శ్రీనాథుడు ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. మామిడి వేమన

13. 'నూనుగు మీసాల నూత్న యవ్వనం'లో శ్రీనాథుడు రచించిన కావ్యమేది?

జ. శాలివాహన సప్తశతి

14. 'శాలివాహన సప్తశతి'కి మూలం ?

జ. సప్తశతీసారటీక

15. 'సప్తశతీసారటీక' అనే నూరుకథలకు టీకా రాసిందెవరు?

జ. పెదకోమటి వేమారెడ్డి

16. హాలుడు ప్రాకృత భాషలో రాసిన 'గాథా సప్తశతి'కి టీకా రాసిన వారు?

జ. పెదకోమటి వేమారెడ్డి (సప్తశతీ సారటీక)

17. పద్యరూపంలో 'పండితారాధ్య చరిత్ర'ను రచించింది?

జ. శ్రీనాథుడు

18. 'పండితారాధ్య చరిత్రకు మూలం ?

జ. పాల్కురికి సోమనాథుని ద్విపద కావ్యం పండితారాధ్య చరిత్ర

19. శ్రీనాథుడు పండితారాధ్య చరిత్రను ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. మామిడి ప్రెగడయ్యకు

20. శ్రీనాథుని అలభ్యకృతులు ?

జ. మరుత్తరాట్చరిత్ర శాలివాహన సప్తశతి పండితారాధ్య చరిత్ర

21. నిండు యవ్వనంలో శ్రీనాథుడు రచించిన కావ్యం?

జ. శృంగార నైషదం

22. 'శృంగార నైషదం'కు మూలం?

జ. సంస్కృతంలో శ్రీహర్షుడు రచించిన 'హర్ష నైషదం'

23. శృంగార నైషదానికి కృతి పతి?

జ. మామిడి సింగన

24. శృంగార నైషదంలో ఎన్ని ఆశ్వాసాలున్నాయి?

జ. 8

25. 'హంస దౌత్యం' కలిగిన శ్రీనాథుని కావ్యం ?

జ. శృంగార నైషదం

26. వివాహానంతరం జరిగిన బువ్వంబంతిని శ్రీనాథుడెందులో వర్ణించాడు?

జ. శృంగార నైషదంలో

27. 'ఆవపచ్చళ్లు చవిచూచిరాదమున' శ్రీనాథుని ఏ కావ్యంలోనిది?

జ. శృంగార నైషదం

28. 'అశేష మనీష హృదయంగముంబుగ' శ్రీనాథుడు రచించిన కావ్యం ?

జ. శృంగార నైషదం

29. తెలుగు పంచమహాకావ్యాల్లో మొదటిది ?

జ. శృంగార నైషదం

30. 'భీమరాజు దండక స్తుతిని' శ్రీనాథుడు ఏ కావ్యంలో వర్ణించాడు?

జ. శృంగార నైషదంలో

31. ఏ కావ్యం రచించడం వల్ల శ్రీనాథుణ్ని 'డుమువుల' కవిగా హేళన చేశారు?

జ. శృంగార నైషదం

32. 'హర విలాసం' అనే కావ్యాన్ని రచించిన కవి ?

జ. శ్రీనాథుడు

33. తెలుగులో లభ్యమవుతున్న తొలి విలాస కావ్యం?

జ. హరవిలాసం

34. శ్రీనాథుడు తన ఏ కావ్యాన్ని శైవ ప్రబంధంగా చెప్పుకున్నాడు?

జ. హరవిలాసం

35. 'హరవిలాసం'లోని ఆశ్వాసాలు?

జ. 7

36. హరవిలాసమును శ్రీనాథుడు ఎవరికి అంకితమిచ్చాడు?

జ. అవచి తిప్పయ శెట్టికి(మిత్రుడికి)

37. 'చిరుతొండ నంబికథ' గల శ్రీనాథుని కావ్యమేది?

జ. హరవిలాసం

38. 'చిరుతొండనంబి కథ'కు ఆధారమైన కథ ?

జ. పాల్కురికి సోమనాథుని బసవ పురాణంలోని సిరియాళుని కథ

39. 'గౌరీ కళ్యాణ' ఘట్టం శ్రీనాథుని ఏ కావ్యంలో ఉంది?

జ. హరవిలాసం

40. హరవిలాసంలో ఉన్న మిగతా ఘట్టాలు?

జ. శివుని దారుకావన విహారఘట్టం, సముద్ర మథన వృత్తాంతం, కిరాతార్జునీయ కథ

41. 'వినాయక దండకం'కలిగిన శ్రీనాథుని కావ్యం?

జ. హరవిలాసం

42. శ్రీనాథుని హరవిలాస రచన కాలం ?

జ. క్రి.శ.1430 – 1435

43. ప్రౌఢ నిర్భర వయః పరిపాకమున శ్రీనాథుడు రచించిన కావ్యం ?

జ. భీమేశ్వర పురాణం

44. భీమేశ్వర పురాణానికి మూలం ?

జ. స్కాంద పురాణం

45. భీమేశ్వర పురాణానికి మరోపేరు?

జ. భీమఖండం

46. భీమేశ్వర పురాణంలోని ఆశ్వాసాలు ?

జ. 6

47. భీమేశ్వర పురాణ కృతిపతి ?

జ. బెండపూడి అన్నయామాత్ముడు(బంధువు)

48. గోదావరి మండల ప్రాంతం వర్ణన ఉన్న శ్రీనాథుని కావ్యం ?

జ. భీమేశ్వర పురాణం

49. భీమేశ్వర పురాణంలో ఉన్న ఘట్టాలు ?

జ. వ్యాస – అగస్త్యుల సమావేశ సన్నివేశం
హాలహాల భక్షణం
త్రిపుర సంహార వృత్తాతం
క్షీరసాగర వృత్తాంతం

50. 'సహకారం భూరుహ పూజ' శ్రీనాథుని ఏ కావ్యంలో ఉంది?

జ. భీమేశ్వర పురాణం

51. క్షేత్ర మహత్మ్య ప్రబోధకమైన శ్రీనాథుని కావ్యం ?

జ. భీమేశ్వర పురాణం

52. 'ప్రౌఢి పరికింప సంస్కృత భాషయంద్రు' అని శ్రీనాథుడు అన్న కావ్యం?

జ. భీమేశ్వర పురాణం

53. 'కాశీపట్టణ విశిష్టత' పాఠ్యభాగం కవి?

జ. శ్రీనాథుడు

54. 'కాశీపట్టణ విశిష్టత' పాఠ్యభాగం ఎక్కడి నుంచి గ్రహించింది?

జ. భీమేశ్వర పురాణం

55. 'లోలార్కుడు' అంటే ?

జ. సూర్యుడు

56. 'ప్రాయమింతకు మిగులగైవ్యాలకుండ' శ్రీనాథుడు రచించిన కావ్యం?

జ. కాశీఖండం

57. 'కాశీఖండం'లోని ఆశ్వాసాలు ?

జ. 7

58. కాశీఖండాన్ని శ్రీనాథుడు ఎవరికి అంకితం చేశాడు?

జ. వీరభద్రారెడ్డి(రాజమహేంద్ర ప్రభువు)

59. కాశీఖండంలోని ఘట్టాలు?

జ. వింధ్య పర్వత విజృంభణం
అగస్త్యుడు కాశిని విడవడం
కుమారస్వామి కాశీ మహత్మ్యం చెప్పడం
గుణనిధి కథ

60. కాశీఖండంలోని గుణనిధి కథకు మరోపేరు?

జ. కుబేర వృత్తాంతం

61. గుణనిధి తల్లిదండ్రులు ?

జ. సోమిదమ్మ, యజ్ఞదత్తుడు

62. 'ఆయఃపిండమ్'గా భావించే శ్రీనాథుని కావ్యం?

జ. కాశీ ఖండం

63. 'కాశీ ఖండమయఃపిండమ్' అనేది తెలుగు కాశీఖండం వల్లనే వచ్చిందన్నదెవరు?

జ. నిడదవోలు వెంకట్రావు

64. శ్రీనాథుని కాశీఖండంలో శిశర్మోపాఖ్యానాన్ని ఎవరు ఎవరికి చెప్పారు?

జ. అగస్త్యుడు, లోపాముద్రకు

65. కాశీఖండంను శ్రీనాథుడు ఏ పట్టణంలో రచించాడు?

జ. రాజమహేంద్రవరంలో

66. అర్థపుష్టితో విలసిల్లే శ్రీనాథుని కావ్యం ?

జ. కాశీఖండం

67. 'క్రీడాభిరామం' ఎవరి రచనగా ప్రసిద్ధి?

జ. శ్రీనాథుని

68. ''క్రీడాభిరామం''కు మూలం ?

జ. సంస్కృత ప్రేమాభిరామం

69. సంస్కృతంలో ప్రేమాభిరామం రచించింది?

జ. రావిపాటి త్రిపురాంతకుడు

70. అవతారికను బట్టి క్రీడాభిరామం ఎవరి కృతి అని చెప్పవచ్చు?

జ. వినుకొండ వల్లభరాయుడు

71. తెలుగులో వెలసిన మొట్టమొదటి హేళన కావ్యం ?

జ. క్రీడాభిరామం

72. క్రీడాభిరామం ఏ సాహిత్య ప్రక్రియకు చెందింది?

జ. వీధి

73. తెలుగులో మొట్టమొదటి రూపకం ?

జ. క్రీడాభిరామం

74. క్రీడాభిరామంలో వర్ణించిన విశేషాలు ఎక్కడ జరిగాయి?

జ. ఏకశిలా నగరంలో

75. కాకతీయుల సాంఘిక జీవితానికి దర్పణం పట్టే శ్రీనాథుని రచన ?

జ. క్రీడాభిరామం

76. క్రీడాభిరామం ఏ రాజు కాలంనాటి ఓరుగల్లు వైభవాన్ని తెలుపుతుంది?

జ. రెండవ ప్రతాపరుద్రుని

77. వేశ్యవాటికలని వర్ణించిన వీధి రూపకం?

జ. క్రీడాభిరామం

78. 'హాలిక వాటిక'లో రైతులు నివసించే వారని తెలిపే శ్రీనాథుని రచన ?

జ. క్రీడాభిరామం

79. పాములాట, కోడి పందేలు, పొట్టేళ్ల పందేలు వర్ణించిన గ్రంధం ?

జ. క్రీడాభిరామం

80. 'దేశభాషలందు తెలుగు లెస్స' అని మొదట ఏ గ్రంధంలో ఉంది?

జ. క్రీడాభిరామం

81. 1909లో మొట్టమొదటి క్రీడాభిరామమును ప్రకటించిందెవరు?

జ. మానవల్లి రామకృష్ణకవి

82. 'ఆంధ్ర కవుల చరిత్ర'లో వీరేశలింగం పంతులు క్రీడాభిరామం ఎవరిదన్నాడు?

జ. వినుకొండ వల్లభరాయుడు

83. 'శివరాత్రి మహత్మ్యం' అనే కావ్యాన్ని రచించిందెవరు?

జ. శ్రీనాథుడు

84. 'సుకుమార చరిత్ర' అనేపేరు శ్రీనాథుని ఏ రచనకు కలదు?

జ. శివరాత్రి మహత్మ్యం

85. 'శివరాత్రి మహత్మ్యం'కు మూలం ?

జ. స్కాంద పురాణంలోని ఈశాన సంహిత

86. 'శివరాత్రి మహత్మ్యం'లోని ఆశ్వాసాలు?

జ. 5

87. 'శివరాత్రి మహత్మ్యం'ను శ్రీనాథుడు ఎవరికి అంకితం చేశాడు?

జ. ముమ్మడి శాంతయ్య

88. ఏ కావ్యంలో శ్రీనాథుడు బాణుని కాదంబరి కథాభాగాలను గ్రహించాడు?

జ. శివరాత్రి మహత్మ్యం

89. 'శివరాత్రి మహత్మ్యం'లో కథానాయకుడెవరు?

జ. సుకుమారుడు

90.'శివరాత్రి మహత్మ్యం'ను శ్రీనాథుడు ఎప్పుడు రచించాడు(కాలం)?

జ. క్రీ.శ.1440

91. తెలుగులో మొట్టమొదటి వీరగాథా కావ్యం రచించిందెవరు?

జ. శ్రీనాథుడు

92. తెలుగులో మొట్టమొదటి వీరగాథా కావ్యం ?

జ. పల్నాటి వీర చరిత్ర

93. 'పల్నాటి వీర చరిత్ర'లో ఎన్ని ప్రకరణలు ఉన్నాయి?

జ. 11

94. పల్నాటి వీర చరిత్రను శ్రీనాథుడు ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. చెన్నకేశవ స్వామికి

95. ప్రజాకవిగా గౌరవం శ్రీనాథునికి ఏ రచన ద్వారా వచ్చింది?

జ. పల్నాటి వీర చరిత్ర

96. దేశికవితా కావ్యంగా ప్రసిద్ధి చెందిన శ్రీనాథుని కృతి?

జ. పల్నాటి వీర చరిత్ర

97. 'కోడిపోరు, గంగిరెద్దులాట' ప్రశంసగల మొట్టమొదటి గ్రంధం?

జ. పల్నాటి వీర చరిత్ర

98. 'కల్లు ప్రతిష్ట' అనే ప్రకరణ కలిగిన కావ్యం ?

జ. పల్నాటి వీర చరిత్ర

99. 'అలరాజు రాయబారం' ఏ కావ్యంలో ఉంది?

జ. పల్నాటి వీర చరిత్ర

100. పల్నాటి వీర చరిత్రను శ్రీనాథుడు ఏ ఛందస్సులో రాశాడు?

జ. మంజరీ ద్విపద

101. శ్రీనాథుని అలభ్య కృతులు?

జ. కాటమరాజు కథ ధనుంజయ విజయం నందనందన చరిత్ర

102. శ్రీనాథుని చాటువులు పేర్కొన్న గ్రంధం ?

జ. శృంగార శ్రీనాథం

103. 'శృంగార శ్రీనాథం' అనే గ్రంధాన్ని రచించిందెవరు?

జ. వేటూరి ప్రభాకరశాస్త్రి

104. 'దీనారటంకాల తీర్థమాడించితి....'అనే చాటు పద్యంలో శ్రీనాథుడు ఎవర్ని స్తుతించాడు?

జ. శారదాదేవి

105. 'చిన్నచిన్న రాళ్లు చిల్లర దేవుళ్లు.....'అనే చాటుపద్యంలో శ్రీనాథుడు ఏ ప్రాంతం గురించి చెప్పాడు?

జ. పల్నాడు

106. శ్రీనాథుని మరికొన్ని చాటు పద్యాలు?

జ. 'సిరిగల వానికి చెల్లును.....'

'అంగడి యారలేదు వరి అన్నము లేదు.....'

'పరమేశా! గంగ విడుము పార్వతి చాలున్.....'

శ్రీనాథుని కావ్య శైలి

107. శ్రీనాథుడు ఏ సంస్కృత అలంకారుడి శైలిని తన రచనలో స్వీకరించాడు?

జ. కుంతకుడు

108. 'హరచూడా హరిణాంక వక్రతయుగాలాంత.....'ఇది శ్రీనాథుని ఏ కావ్యంలో ఉంది?

జ. భీమేశ్వర పురాణం

109. 'వచియింతు వేములవాడ భీమన భంగి నుద్దండలీల.....'అని శ్రీనాథుడు ఏకావ్యంలో చెప్పాడు?

జ. కాశీఖండం

110. 'జననీ జనకుల గొలుచుట తనయునకును ముఖ్యమైన ధర్మము' అని ఏ కావ్యంలో చెప్పాడు?

జ. కాశీఖండం

111. 'ఎవ్వరేమండ్రుగాక నాకేటి కొఱత, నా కవిత్వంబు కర్ణాట భాష' అని శ్రీనాథుడు ఏ కావ్యంలో చెప్పుకున్నాడు?

జ. భీమేశ్వర పురాణంలో

112. 'ప్రౌఢి పంకింప సంస్కృత భాషయండ్రు, పలుకునుండికారమున నాంధ్రభాషయండ్రు.....' అని శ్రీనాథుడన్న కావ్యం ?

జ. భీమేశ్వర పురాణం

113. 'పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరుని లేవ సూక్తి వైచిత్రి నొక్కక్కమాటు...' అన్న కవి ?

జ. శ్రీనాథుడు

114. 'భాషింతు నన్నయ్యభట్టు మార్గంబున ఉభయవాక్ర్పౌఢి నొక్కొక్కమాటు....'అన్న కవి ?

జ. శ్రీనాథుడు

115. 'బ్రహ్మీదత్త వరప్రసాదుడవు...' అని శ్రీనాథుని గురించి ఎవరు చెప్పారు?

జ. మామిడి సింగన

116. 'ఆగమ జ్ఞాననిధివి తత్వార్థ ఖనివి' అని శ్రీనాథుని పొగిడింది?

జ. అవచి తిప్పయశెట్టి

117. 'సూనాస్త్ర ప్రమదామద స్ఫురిత వక్షోజాతి కాఠిన్యమున్' అని శ్రీనాథుని ప్రశంసించిందెవరు?

జ. 'రాధామాధవం'లో చింతలపూడి ఎల్లనార్యుడు

118. సంస్కృత ప్రాకృత సారసేన ముఖ్య భాషా పరిజ్ఞాన పాటవంబు....'అని శ్రీనాథుని ప్రశంసించిందెవరు?

జ. 'నాసికేతోపాఖ్యానంలో దగ్గుపల్లి దుగ్గన

119. శ్రీనాథుని యుగాన్ని ఏమంటారు?

జ. సంధియుగం

120. సంస్కృత కావ్యానువాద మార్గదర్శకుడెవరు?

జ. శ్రీనాథుడు

121. ఏ పద్య రచనలో శ్రీనాథునికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది?

జ. సీస పద్యం

122. శ్రీనాథుని సమకాలికులు?

జ. పోతన, పిల్లలమర్రి పిన వీరభద్రుడు